# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


**నేటి కందం- నేటికి అందం**



వర్చస్సుతోడ-దేశ
మ్మర్చిషృత్వమునుబొంద ?యభినందనలన్
కర్పూరముగా నొసగుచు
చర్చలు సాగించు కొరకు చైనా వచ్చెన్ !!

(భారత ఔన్నత్యాన్ని తెలుసుకొని ఈరోజు చైనా విదేశాంగ మంత్రి మన భారత దేశానికి చర్చల కొరకు వచ్చాడు)



-రాధశ్రీ
సెల్:9494481210

**చురక**

అధికారం పొందాలనే
ఆరాటం పరుగులు
పెట్టుతుంది పాదయాత్ర
పోరాటం మెరుగులు.
ప్రజల మధ్య ధ్వనిస్తేనే
ప్రతిపక్షం గుర్తింపు
పార్టీ ఏదైనా గాని
ప్రతి నేతకు వర్తింపు.



-వేల్పుల నారాయణ
9440433475


హైదరాబాద్ బుధవారం 20-8-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :32 సంచిక:15 పేజీలు:6 వెల: రూ.1/-


# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్డీఏ.. సీఎం రేవంత్ ఫైర్



హైదరాబాద్, ఆగష్టు 19:ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది తెలుగు ప్రజల ప్రతిష్టను పెంచే విధంగా తీసుకున్న నిర్ణయమని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను ఎన్డీఏ కూటమి అపహాస్యం చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీఏ దుర్వినియోగం చేస్తోందని ఫైర్ అయ్యారు. ఇవాళ(మంగళవారం) హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒకవైపు, రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న ఎన్డీఏ కూటమి మరోవైపు ఉన్నాయని చెప్పుకొచ్చారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్న వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని ఉద్ఘాటించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పార్టీలు మద్దతుగా నిలవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గెలుపునకు చంద్రబాబు, కేసీఆర్, పవన్ కల్యాణ్, జగన్ కృషిచేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని సూచించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ సభ్యుడు, ప్రతినిధి కాదని స్పష్టం చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఏ పార్టీతో సంబంధం, అనుబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాజ్యాంగ పరిరక్షకుడిగా వ్యవహరిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని చెప్పుకొచ్చారు. బీసీ బిల్లు ఆమోదం పొందాలంటే న్యాయకోవిదుడు కీలక పదవిలో ఉండాలని సూచించారు. రాధాకృష్ణన్ గెలిస్తే.. బీసీలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని తెలిపారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కిచెప్పారు. ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. ఇది తెలంగాణ వర్సెస్ తమిళనాడు కాదని వెల్లడించారు. రాజ్యాంగాన్ని రక్షించేవారికి, రాజ్యాంగాన్ని గౌరవించనివారికి జరిగే పోరాటమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎన్డిఏ అభ్యర్థికి సపోర్ట్ చేయండి.. ప్రతిపక్షాలకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఉపరాష్ట్రపతి పవికి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశాక.. ఆ పదవిలో ఎవరు భర్తీ చేస్తారన విషయంలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఎన్డిఏ.. మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేస్తున్న సిపి రాధాకృష్ణన్‌ను తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది. అయితే తాజాగా ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) రాధాకృష్ణను ఉప రాష్ట్రపతిగా చేసేందుకు ప్రతిపక్షాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నిక లేకుండా ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు అన్ని ప్రతిపక్షపార్టీలు సహకరించాలని మోదీ కోరికనట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డిఏ ఎంపిల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను మోదీ ఎంపిలకు పరిచయం చేశారు. ఆనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రలు సన్మానించారు.

# 50 మంది వ్యోమగాముల్ని తయారు చేయాలి

## -శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ ఆగష్టు 19 (ఎక్స్ పెప్రేస్స్ న్యూస్ );: అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి వచ్చిన ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ మాట్లాడారు. ఢిల్లీలో ఆ ఇద్దరూ పలు అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసుకున్నారు. యాక్సియం-4 స్పేస్ మిషన్‌కు గ్రూప్ కెప్టెన్ శుక్లా .. పైలెట్‌గా చేశారు. సోమవారం ఆ ఇద్దరూ కాసేపు ముచ్చటించారు. ఆ భేటీకి సంబంధించిన వీడియోను రిలీజ్ చేశారు. అంతరిక్షంలో వాతావరణం భిన్నంగా ఉంటుందని, అక్కడ గురుత్వాకర్షణ ఉండదని శుక్లా అన్నారు. స్పేస్ స్టేషన్‌లో ఫుడ్ చాలా పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. అక్కడ చాలా తక్కువ స్థలం ఉంటుందని, దాని వల్ల కార్గో చాలా ఖరీదుగా మారుతుందని శుక్లా చెప్పారు. మనకు కావాల్సిన ఆహారాన్ని లైట్‌గా ప్యాక్ చేస్తామని, ప్రయోగాలు ఎప్పటికీ జరుగుతూనే ఉంటయాన్నారు. నేను ఎక్కడికి వెళ్లినా, అక్కడ అందరూ సంతోషంగా ఉన్నారని, అంతరిక్ష రంగంలో భారత్ మెరుగైన ప్రదర్శన ఇస్తుందన్న విషయం అందరికీ తెలుసు అని శుక్లా అన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టు గురించి ఎంతో మంది ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. ఎప్పుడు ఆ మిషన్ జరుగుతుందని



ప్రశ్నిస్తున్నారని శుక్లా తెలిపారు. ఎయిర్ ఫోర్స్‌లో తాను చేరినప్పుడు, ఇక తాను చదివేది ఏమీలేదనుకున్నానని, కానీ ఆ తర్వాత చాలా చదువాల్సి వస్తోందన్నారు. టెస్ట్ పైలెట్‌గా మారిన తర్వాత ఈ మిషన్ కోసం ప్రిపేర్ కావాల్సి వచ్చింద న్నారు. తాము వెళ్లిన మిషన్ సక్సెస్ అయ్యిందని, అంత మాత్రాన మిషన్ పూర్తి అయినట్లు కాదు అని శుక్లా తెలిపారు. శుక్లాతో మాట్లాడిన మోదీ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యోమ గాముల బృందాన్ని తయారు చేయా లన్నారు. సుమారు 40 నుంచి 50 మంది వ్యోమగాముల బృందాన్ని సంకల్పిస్తున్నట్లు చెప్పారు. తాను బాల్యంలో ఉన్నప్పుడు రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లారని, అప్పుడు ఆస్ట్రోనాట్ కావాలన్న ఆలోచన తనకు కలగలేదని శుక్లా అన్నారు. కానీ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి వచ్చిన తర్వాత స్కూల్ పిల్లలతో మూడుసార్లు మాట్లాడానని, ప్రతి ప్రోగ్రామ్‌లో ఎలా తాను ఆస్ట్రో నాట్ కావాలని పిల్లలు అడిగినట్లు శుక్లా చెప్పారు. ఇదే మన దేశానికి పెద్ద సక్సెస్‌గా భావించవచ్చు అన్నారు. ఇప్పుడు ఇది సాధ్యమే అని ఇండియాలో తెలుసు అని, మనకు ఆప్షన్ ఉందని, ఆస్ట్రోనాట్ కావచ్చు అని పిల్లలు అనుకుంటారన్నారు. వీలైనంత మందిని తన స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని శుక్లా తెలిపా రు. స్పేస్ స్టేషన్, గగన్‌యాన్.. ఈ రెండూ అతి పెద్ద ప్రాజెక్టులు అని, వీటి ఏర్పాట్లలో నీ అనుభవం ఉపయుక్తంగా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు.

# 40 అంతస్తుల భవనమంత పొడవైన రాకెట్ నిర్మిస్తున్నాం..

## -వెల్లడించిన ఇస్రో చీఫ్ నారాయణన్



హైదరాబాద్, ఆగష్టు 19:భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ వీ నారాయణన్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్రో 40 అంతస్తుల భవనం అంత పొడవైన రాకెట్‌ను నిర్మిస్తుందని.. 75 టన్నుల పేలోడ్‌ను తక్కువ ఎత్తులోని భూకక్ష్యలోకి తీసుకెళ్లగలదని తెలిపారు. ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది ఇస్రో నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ వంటి ప్రాజెక్టులను చేపట్టనుందని పేర్కొన్నారు. భారతీయ రాకెట్ ద్వారా 6,500 కిలోల అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తయారు చేసిన మొదటి లాంచర్ 17 టన్నుల బరువు కలిగి ఉండేదని.. ఇది 35 కిలోల పేలోడ్‌ను భూమి దిగువ కక్ష్యకు పంపారన్నారు.

ఈ రోజు మనం 75వేల కిలోల పేలోడ్‌ను పంపగల రాకెట్‌ను తయారు చేస్తున్నామని.. దీని ఎత్తు 40 అంతస్తుల భవనం అంత ఎత్తులో ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరం ఇస్రో భారత నావికాదళం కోసం నిర్మించిన టెక్నాలజీ ప్రదర్శన ఉపగ్రహంచ మిలిటరీ కమ్యూనికేషన్ ఉపగ్రహం GSAT-7R ను ప్రయోగించాలని యోచిస్తున్నట్లు నారాయణన్ వెల్లడించారు. ఇది ప్రస్తుత GSAT-7 (రుక్మిణి) ఉపగ్రహాన్ని భర్తీ చేయనుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతరిక్షంలో కక్ష్యలో భారత్ 55 ఉపగ్రహాలను కలిగి ఉందని, రాబోయే మూడు-నాలుగు సంవత్సరాలలో ఇది మూడు రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్‌ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. భారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి నారాయణన్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

# విపక్ష పార్టీల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బి.సుదర్శన్ రెడ్డి

న్యూఢిల్లీ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిని విపక్ష పార్టీలు ప్రకటించాయి. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1971లో ఉస్మానియా వర్సిటీలో బి.సుదర్శన్ రెడ్డి లా చదివారు. 2007-11 మధ్య ఆయన సుప్రీం కోర్టు జడ్జిగా పని చేశారు. గోవా తొలి లోకాయుక్తగా ఆయన సేవలందించారు. 2005లో గువాహటి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేశారు. ఇప్పటికే ఎన్డిఏ ఉప రాష్ట్రవతి అభ్యర్థిగా సి.పి. రాధాకృష్ణన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రాధాకృష్ణన్, సుదర్శన్ రెడ్డిల మధ్య ఉప రాష్ట్రపతి పదవి కోసం సెప్టెంబర్ 9న పోటీ జరగనుంది.

# ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుంది

## -రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:: ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పంజాగుట్టలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీ డేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియచేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టుకున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీ రంగంలో నిష్ణాతులైన వారిచే ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీలను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీలలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్ఓ మల్సూర్‌లు అందచేశారు.

# త్రైపాక్షిక మీటింగ్‌కు కూడా తాము సిద్ధం

## -ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

వాషింగ్టన్ ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీమీడియాతో మాట్లాడారు. రష్యాతో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో పుతిన్‌తో జరిగే చర్చల అంశంలో తుది తేదీలు ఏమీ ఖరారు కాలేదని ఆయన అన్నారు. ట్రంప్‌తో భేటీ తర్వాత.. రష్యా, ఉక్రెయిన్ మధ్య చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. త్రైపాక్షిక మీటింగ్‌కు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వెల్లడించాడు. ఒకవేళ ద్వైపాక్షక చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ట్రంప్‌తో చెబితే, దానికి కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు జెలెన్‌స్కీ తెలిపాడు. శాంతి స్థాపన కోసం ఉక్రెయిన్ ఎప్పటికీ వెనుకడుగు వేయదని ఆయన అన్నారు.జెలెన్‌స్కీతో జరిగిన భేటీ గురించి వైట్‌హౌజ్ నుంచి పుతిన్‌తో మాట్లాడినట్లు ట్రంప్ చెప్పారు. మీటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపానన్నారు. అయితే పుతిన్, జెలెన్‌స్కీ కలిసే వేదికను ఇంకా ఖరారు చేయలేదన్నారు. ఆ సమావేశం తర్వాత త్రైపాక్షిక సమావేశం జరిగే అవకాశాలు ఉన్నాయని, ఆ మీటింగ్‌లో పుతిన్, జెలెన్‌స్కీతో పాటు తాను కూడా పాల్గొననున్నట్లు ట్రంప్ వెల్లడించారు. ఉక్రెయిన్ అంశంలో సెక్యూర్టీ గ్యారెంటీలను కూడా డిస్కస్ చేసినట్లు తెలిపారు.

# తెలంగాణలో అప్పటి దాకా వానలే.. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ..!



హైదరాబాద్, ఆగష్టు 19: వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో ఐదురోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దక్షిణ ఒడిశా తీరంలో ఏర్పడిన వాయుగుండం పశ్చి, వాయువ్య దిశగా కదిలి భవానీపట్నానికి 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని.. దక్షిణ ఒడిశా, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ రాబోయే 12గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.

బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

# హౌసింగ్ స్కీమ్‌లో అవినీతి.. మంత్రి ఉత్తమ్ చర్యలు

హైదరాబాద్, ఆగష్టు 19:హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.


**హౌసింగ్ స్కీమ్‌లో అవినీతి..**

**మంత్రి ఉత్తమ్ చర్యలు**

హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.


# కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిసిన కాంగ్రెస్ ఎంపీలు.. ఎందుకంటే..

న్యూఢిల్లీ, ఆగష్టు 19: కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఇవాళ(మంగళవారం) ఢిల్లీలో కలిశారు. కాంగ్రెస్ ఎంపీల ఫోరమ్ చైర్మన్ మల్లు రవి ఆధ్వర్యంలో జేపీ నడ్డాను ఎంపీలు కలిశారు. ఈ వారంలో 62 వేల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి ఇస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. 14వేల మెట్రిక్ టన్నులు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి పంపినట్లు జేపీ నడ్డా చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో రాష్ట్రానికి 14వేలు మెట్రిక్ టన్నులు యూరియా వస్తుందని కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు.

వారం రోజుల్లో 48 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

వారం రోజులుగా యూరియా కోసం ఎంపీలు అంతా పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం కూడా ప్రతిపాదించామని అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేరుగా కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిశారని వివరించారు. ఎంపీలం



పలుమార్లు మంత్రి నడ్డాను కలిశామని గుర్తుచేశారు. తాము పలుమార్లు మంత్రిని కలవడంతోనే యూరియా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# సుస్థిరాభివృద్ధి సాధనలో సాంప్రదాయేతర ఇంధనాలు

## (20 ఆగష్టు "జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం" సందర్భంగా)

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం రోజున భారత ప్రభుత్వ పునరుత్పాదక శక్తి మంత్రిత్వశాఖ 2004 నుంచి ప్రతి ఏట నిర్వహిస్తున్న "జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం" లేదా "నేషనల్ రెన్యువబుల్ ఎనర్జీ డే" పాటించడం జరుగుతున్నది. పునరుత్పాదక లేదా తరగని శక్తి వనరులను విరివిగా వాడుకోవడం, అవగాహన కలిపించడం, ప్రయోజనాలను వివరించడం, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని సులభంగా ఉత్పత్తి చేయడం, పునరుత్పాదక శక్తి అభివృద్ధికి తగిన సాంకేతిక పరిజ్ఞానాలను మెరుగుపరచడం లాంటి అంశాలను సామాన్య జనాలకు వివరించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం సందర్భంగా పోటీతత్వంతో తరగని ఇంధనాలను ఉత్పత్తి చేయడం, సమిష్టిగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు కృషి చేయడానికి నేటి ప్రభుత్వమా కాకుండా పౌర సమాజం కూడా నిరంతర కృషిని కొనసాగించాలి.

పునరుత్పాదక తరగని సుస్థిర ఇంధనాలు:

సహజ వనరుల నుండి ఎంత కాలం వాడినా, ఎంత పరిమాణం ఉత్పత్తి చేసిన తరగని ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే శక్తిని 'పునరుత్పాదక లేదా తరగని శక్తి' అని అంటాం. సూర్యరశ్మి (సౌర శక్తి), గాలి (పవన శక్తి), సముద్రం (అలల శక్తి), నదులు లేదా జలాశయాలు (జల విద్యుత్తు శక్తి), నీటి బుగ్గలు (భూ ఉష్ణ శక్తి), బయో మాస్ (జీవ ఇంధనాలు) వంటి సహజ తరగని శక్తి వనరుల నుంచి ఉత్పన్నం చేస్తున్న శక్తిని "పునరుత్పాదక లేదా తరగని శక్తి లేదా సాంప్రదాయేతర శక్తి" అని అర్థం చేయుకోవాలి. అనాదిగా మనం వాడుతున్న సాంప్రదాయ వనరులైన బొగ్గు, డిజిల్, పెట్రోల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటి వనరులను శిలాజ ఇంధనాలు లేదా సాంప్రదాయ తరిగే ఇంధనాలుగా పిలుస్తున్నాం. ఇవి ప్రకృతిలో పరిమితంగా ఉంటాయి. వీటిని వాడిన కొద్దీ క్రమంగా తగ్గుతాయి. కొంత కాలం తర్వాత ఈ వనరులు పూర్తిగా అయిపోవచ్చు. ఇలాంటి భూమి నుంచి లభించే శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు విడుదల అవడం వల్ల భూతాపంతో పాటు పర్యావరణ కాలుష్య సమస్య కూడా ఉత్పన్నం అవుతున్నది.

పునరుత్పాదక విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 3వ స్థానంలో భారత్:

పునరుత్పాదక శక్తి వినియోగం ఫలితంగా వాతావరణ కాలుష్యం తగ్గడం, కార్బన్ ఉద్గాలు తగ్గడంతో భూతాపం అదుపులో ఉండడం, నిరంతరం అందుబాటు ఉంటూ సుస్థిరాభివృద్ధికి దోహదపడడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. నేటి వరకు భారత దేశంలో ఉత్పత్తి అవుతున్న 452 గీగా వాట్ల విద్యుచ్ఛక్తిలో దాదాపు 46 శాతం (191 గీగా వాట్లు) పునరుత్పాదక శక్తి వినియోగపడుతున్నది. నేడు దేశవ్యాప్తంగా 203 గీగా వాట్ల విద్యుత్తు తరగని ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతుండగా, 2030 నాటికి 500 గీగా వాట్ల సామర్థ్యానికి పెంచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. ప్రపంచ దేశాల్లో అధికంగా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశాల జాబితాలో (అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత) భారత్‌కు 4వ స్థానం లభించడం హర్షదాయకం. పునరుత్పాదక శక్తి వనరుల్లో సౌర శక్తి, పవన శక్తి అగ్ర భాగాన ఉన్నాయని గమనించాలి.

నేడు భారత్‌లో ఇంటింటా సౌరశక్తి వినియోగం పెరుగుతోంది. పునరుత్పాదక శక్తి వనరుల పట్ల అవగాహన పెరుగుతోంది. మనం కూడా మన ఇండ్లలో సోలార్ ఎనర్జీ యూనిట్లను ఏర్పాటు చేసికుందాం. ఆర్థికంగా లాభపడుతూ పర్యావరణ కాలుష్యాలను తగ్గిద్దాం. సోలార్ యూనిట్ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం భారీగా సబ్సీడీని ఇస్తూ ప్రోత్సహించడం సంతోషదాయకం.

–డా౹౹బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) లో భారత తొలి వ్యోమగామి చేరిక దేశ అంతరిక్ష ప్రయాణంలో కొత్త అధ్యాయానికి నాంది: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 19:భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్షంలో నిర్వహించిన ప్రయోగాలు దేశాన్ని విశ్వబంధుగా మార్చాయని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, ఎర్త్ సైన్సెస్ శాఖల సహాయ మంత్రి (స్వతంత్ర), పీఎంవో, అణుశక్తి విభాగం, అంతరిక్ష, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ప్రయోగాలు ఒక భారతీయుడు స్వదేశీ సాధనాలతో చేసినప్పటికీ, వాటి లాభాలు మొత్తం మానవాళికి అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. సహజంగా, ఈ ప్రయోగాలు జీవశాస్త్రం, వృక్ష శరీరధర్మ శాస్త్రానికి సంబంధించినవి.

2047 నాటికి వికసిత భారత్ కోసం అంతరిక్ష కార్యక్రమం కీలక పాత్ర అనే అంశంపై ఈ రోజు లోక్ సభలో ప్రత్యేక చర్చను ప్రారంభించిన డాక్టర్ జితేంద్ర సింగ్... గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర కేవలం ఒక అసాధారణ విజయం మాత్రమే కాదని, తక్కువ ఖర్చుతో కూడుకున్న అంతరిక్ష సాంకేతికత, అంతర్జాతీయ సహకారం, స్వదేశీ ఆవిష్కరణలలో పెరుగుతున్న భారత్ సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో భారత మొదటి వ్యోమగామి ఉండటాన్ని "చారిత్రాత్మక విజయ ప్రస్థానం"గా మంత్రి అభివర్ణించారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా భారత్ ప్రయాణంతో ఈ విజయాన్ని అనుసంధానించారు.

ఐఎస్ఎస్ మిషన్‌ను ప్రపంచంలోని ఇతర దేశాల వ్యయంతో పోలిస్తే ఎంతో తక్కువ ఖర్చులో పూర్తి చేయగలిగినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇది భారతదేశం తన మేధో వనరులను అధునాతన శాస్త్రీయ ప్రణాళికతో సమన్వయం చేసుకునే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. "ఈ విజయం మన శాస్త్రవేత్తల ప్రతిభను, అలాగే సంస్కరణల ద్వారా అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించినప్పుడు ఏర్పడిన అనుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తుంది'' అని మంత్రి అన్నారు. అలాగే, ప్రస్తుతం 300కు పైగా అంతరిక్ష అంకుర సంస్థలు భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు.

ఐఎస్ఎస్ లో జీవశాస్త్రం, వ్యవసాయం, బయోటెక్నాలజీ, మెదడుకు సంబంధించిన పరిశోధనా రంగాల్లో... శుక్లా ప్రయోగాలు చేశారనీ, ఇవన్నీ భారతదేశంలోనే రూపకల్పన చేసి అభివృద్ధి చేసినవే కావడంతో, ఆత్మనిర్భర్ భారత్ దృష్టిని ఇవి మరింత బలపరుస్తాయని మంత్రి అన్నారు. ఈ అధ్యయనాల ప్రయోజనాలు అంతరిక్షానికి మాత్రమే పరిమితం కాకుండా, ఆరోగ్యం, వ్యవసాయం, విపత్తు నిర్వహణ, పట్టణ ప్రణాళిక వంటి రంగాలకు కూడా ఉపయోగపడతాయని ఆయన స్పష్టం చేశారు.

భారత అంతరిక్ష పురోగతిని వేగవంతం చేసే సానుకూల విధాన వ్యవస్థను అందించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని డాక్టర్ జితేందర్ సింగ్ ప్రశంసించారు. 2018 లో ఎర్రకోట నుంచి ప్రకటించిన భారత అంతరిక్ష ప్రయాణ లక్ష్యాలు ఇప్పుడు నాసా, అక్సియమ్ స్పేస్, స్పేస్ఎక్స్ వంటి సంస్థలతో సాంకేతిక సహకారాలకు దారి వేసిందని ఆయన పేర్కొన్నారు.

2026లో వ్యోమిత్ర హ్యూమనాయిడ్ మిషన్, 2027లో గగన్ యాన్ కార్యక్రమం కింద తొలి భారతీయ వ్యోమగామి ప్రయాణం, 2035 నాటికి సొంతంగా భారత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, 2040 నాటికి చంద్రుడిపై భారతీయ వ్యోమగామి అడుగు పెట్టడం భారత్ నిర్దేశించుకున్న పెద్ద లక్ష్యాలని శ్రీ జితేంద్ర సింగ్ వివరించారు. "2047కి కొన్ని సంవత్సరాల ముందే ఒక యువ భారతీయుడు చంద్రుని ఉపరితలం నుంచి 'వికసిత్ భారత్' ఆవిర్భావాన్ని ప్రకటిస్తాడు" అని ఆయన సభాముఖంగా ప్రగాఢ విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

"ఇది కేవలం ఒక వ్యోమగామి గురించి మాత్రమే కాదు. ప్రపంచంలో భారత్ స్థానానికి, నక్షత్రాలను అందుకోవాలనే ప్రతి ఒక్కరి ఆలోచనలకు సంబంధించినది" అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

# పార్లమెంట్ ప్రశ్న: కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 19:తీర ప్రాంతాలను, జీవవ్యవస్థలను పరిరక్షించేందుకు, మత్స్యకారులు, ఇతర ప్రాంతీయ సమూహాల జీవనోపాధికి భద్రతను కల్పించేందుకు 1991 నుంచి కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) నియమావళిని మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. అదే సమయంలో శాస్త్రీయ నియమాల ఆధారంగా అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది. 1991 నాటి ఈ నియమావళిని 2011లోని సీఆర్‌జడ్/ఐలాండ్ ప్రొటెక్షన్ జోన్ (ఐపీజడ్) నియమావళి భర్తీ చేసింది. అనంతరం 2019లో సీఆర్‌జడ్/ఐలాండ్ కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (ఐసీఆర్‌జడ్) నియమావళిలో మార్పులు చేశారు. 2019 నియమావళి ప్రకారం అన్ని కోస్తా తీర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ కోస్టల్ జోన్ నిర్వహణ ప్రణాళిక (సీజడ్ఎంపీ)లు, ద్వీప ప్రాంతాల నిర్వహణ జోన్ ప్రణాళిక (ఐసీఆర్‌జడ్‌పీ)లు లేదా సమీకృత ద్వీప నిర్వహణ ప్రణాళిక (ఐఐఎంపీ)లను ఆధునికీకరించి ఆమోదం కోసం మంత్రిత్వ శాఖకు సమర్పించాలి. నవీకరించిన ప్రణాళికలు ఆమోదం పొందే వరకు సీఆర్‌జడ్/ఐపీజడ్ నియమావళిలోని 2011 నిబంధనలు అమల్లో ఉంటాయి. ఇప్పటి వరకు ఒడిశా, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలకు చెందిన సీజడ్ఎంపీలు, గ్రేట్ నికోబార్, లిటిల్ అండమాన్లకు చెందిన ఐసీఆర్‌జడ్‌పీలు ఆమోదం పొందాయి. సీఆర్‌జడ్ నియమావళి 2019 లోని అనుబంధంఎ‌లోని మార్గదర్శకాలకు అనుగుణంగా సీజడ్ఎంపీ నవీకరణ ఉంది. ఇది తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలనే బేధం లేకుండా దేశమంతా వర్తిస్తాయి. మంత్రిత్వ శాఖ అనుమతి పొందిన సంస్థల ద్వారా ఆయా రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల సీజడ్ఎంఏలు నిర్దేశించిన మార్గదర్శకాలు అనుగుణంగా కోస్టల్ జోన్ నిర్వహణ ప్రణాళిక (సీజడ్ఎంపీ)ను మెరుగుపరచడానికి కావాల్సిన అధ్యయనాలు, సర్వేలు చేపడుతున్నారు.

పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 ప్రకారం 2011, 2019 సీఆర్‌జడ్ నియమావళి ఉల్లంఘనలపై శిక్షార్హమైన చర్యలు ఉంటాయి. దేశంలో జరుగుతున్న సీఆర్‌జడ్ నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడానికి పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లోని 5, 10, 19 సెక్షన్ల ప్రకారం రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల కోస్తా జోన్ల నిర్వహణ అథారిటీ (సీజడ్ఎంఏ)లకు మంత్రిత్వ శాఖ అధికారాలను అప్పగించింది. గడచిన పదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 53 ఉల్లంఘన కేసులు నమోదయ్యాయని ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ (ఏపీసీజడ్ఎంఏ) సమాచారం ఇచ్చింది.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన బాస్ ఫోటో స్టూడియో టీం



ములుగు, ఆగష్టు 19: ములుగు జిల్లాలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ 186 వ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం ద్వారా డాగురె చిత్రపటానికి పూలమాలవేసి వారిని గుర్తు చేసుకున్నారు.

ఈ యొక్క ఫోటోతో ఎన్నో కళారంగానికి వన్నెతెచ్చిన కెమెరాలను గుర్తు చేసుకొని వాటి ద్వారా ఎంతో మంది జీవన ఉపాధి పొందుతూ జీవనం గడుపుతున్నారని చెబుతున్నారు.

అనంతరం బాస్ ఫోటో స్టూడియో టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఫోటోగ్రాఫర్స్.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిడెంట్ చంద్రశేఖర్, ఆర్ ఎం ఓ సంపత్, బాస్ ఫోటో స్టూడియో మాట్ల బద్రి, మాట్ల సంపత్,సాగర్ పొన్నాల, సాయి నిగ్గుల, అజయ్ కురాకుల, సాయి,ఖీ.ఖీ రమేష్, తరుణ్, వివిధ ఫోటోగ్రాఫర్స్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. పంపిణీ చేసిన బాస్ ఫోటో స్టూడియో టీం

# బొగ్గు గనుల తవ్వకం విధుల్లో మహిళలు

న్యూఢిల్లీ, ఆగష్టు 19:కోల్ ఇండియా (సీఐఎల్) మహిళల నిర్వహణలో తన తొలి ఔషధశాల సేవలను బిలాస్‌పూర్‌లో గల సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (ఎస్ఈసీఎల్)కు చెందిన వసంత్ విహార్ డిస్పెన్సరీలో గత నెల 14న ప్రారంభించింది. ఈ డిస్పెన్సరీలో పనిచేసే సిబ్బంది అంతా మహిళలే. వీరు ఆరోగ్య సంరక్షణకు సంబంధించి అన్ని సేవలను అందిస్తున్నారు.

పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలను కల్పించాలన్న మా కట్టుబాటును మరింత పక్కాగా అమలుచేయాలనే ఉద్దేశంతో మహిళల నాయకత్వంలో అనేక ముఖ్య కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. దీని ద్వారా సంస్థాగత శ్రేష్ఠత్వానికి ఊతాన్నివ్వడంతో పాటు బొగ్గు రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం, వారికి దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ, సాంకేతిక, ప్రణాళిక విభాగాలు తదితర విభిన్న రంగాల్లో నాయకత్వ అవకాశాలను కల్పించాలన్నదే మా నిబద్ధత.

సీఐఎల్‌కు చెందిన వివిధ అనుసంస్థల్లో మహిళల సారథ్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు ఇలా ఉన్నాయి:

–ఎస్ఈసీఎల్‌కు చెందిన వసంత్ విహార్ ఔషధశాల. ఇది బిలాస్‌పూర్ లో ఉంది.

–సీసీఎల్‌కు చెందిన రాజేంద్ర నగర్ ఔషధశాల. ఇది రాంచీలో ఉంది.

–బీసీసీఎల్‌కు చెందిన కోయ్‌లా నగర్ ఆసుపత్రి (ఉదయం పూట మాత్రమే పనిచేస్తుంది). ఇది ధన్‌బాద్‌లో ఉంది.

– డబ్ల్యూసీఎల్‌కు చెందిన సద్భావన కాలనీ డిస్పెన్సరీ. ఇది నాగపూర్‌లోని పాటన్‌సాంగీలో ఉంది.

–ఎస్ఈసీఎల్‌కు చెందిన 'కండిషన్ ఆధారిత పర్యవేక్షక ప్రయోగశాల'. ఇది గేవ్‌రాలోని సెంట్రల్ ఎక్స్‌కవేషన్ వర్క్‌షాపులో ఓ భాగం.

–ధన్‌బాద్‌లోని ఎల్ఈడీ, సౌర సామగ్రికి సంబంధించిన కేంద్రీకృత సాంకేతిక కేంద్రం.

–ఎన్‌సీఎల్‌కు చెందిన కాస్ట్, బడ్జెట్ సెల్. ఇది సింగ్‌రౌలీలోని ఎన్‌సీఎల్ ప్రధాన కేంద్రంలో ఓ భాగం.

2. మహిళల నాయకత్వంలో "జ్యోతి – రైజింగ్ టుగెదర్, లీడింగ్ ది వే" (జ్యోతి.. కలిసి ఎదుగుదాం, దారిని చూపిద్దాం) పేరిట ఒక ప్రధాన కార్యక్రమాన్ని కోల్ ఇండియా తన అత్యున్నత శిక్షణ సంస్థ 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోల్ మేనేజ్‌మెంట్' (ఐసీఎం) ఆధ్వర్యంలో ప్రారంభించింది. సీఐఎల్‌లో ఉన్నత బాధ్యతలను నిర్వహించడానికి మహిళా అధికారులను సన్నద్ధపరచడానికి ఉద్దేశించిన అయిదు నెలల కార్యక్రమమిది. దీనిలో భాగంగా కమ్యూనికేషన్, నిర్ణయాలు తీసుకోవడం, మానసిక జ్ఞానార్జన, వ్యవహార నైపుణ్య సాధన, వ్యక్తిగా ఎదగడంతో పాటు నాయకత్వ బాధ్యతను స్వీకరించడానికి తయారుగా ఉండడం వంటి విషయాల్లో అభ్యర్థినుల సామర్థ్యాలను పెంచుతారు. ఈ కార్యక్రమం అత్యుత్తమ పద్ధతులపై అవగాహన కలిగించడం, నెట్‌వర్కింగ్ అవకాశాలు, మార్గదర్శనం, సంస్థాగత సహాయం వంటివి కూడా సమకూర్చి బొగ్గు రంగంలో సమర్థులైన మహిళా నేతలను తయారు చేస్తుంది.

3. కోల్ ఇండియాలో ఉద్యోగి మరణించినట్లయితే, ఆ ఉద్యోగిపై ఆధారపడ్డ ఆడపిల్లలకు.. వారికి పెళ్లి అయినా, కాకపోయినా.. ఉద్యోగం ఇచ్చే అంశాన్ని ఇప్పుడు పరిశీలిస్తున్నారు. ఈ అవకాశం ఇంతకు ముందు లేదు.

4. సీఐఎల్ సంస్థాగత వ్యవహారాలలో మహిళల భాగస్వామ్యం ఇదివరకటి కంటే పెరిగింది. దీనిని ప్రోత్సహించడానికి సంస్థ కట్టుబడి ఉంది. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు, మహిళలను కలుపుకొని ముందుకు పోయేందుకు అన్ని కమిటీలలో ఒక మహిళా ప్రతినిధిని తప్పక చేర్చుకోవాలనే నియమాన్ని ఏర్పరిచారు.

5. ఎల్ఈడీ ఆధారిత, సౌర శక్తి ఆధారిత పరికరాల మరమ్మతు, నిర్వహణ బాధ్యతలను పూర్తిగా మహిళా సాంకేతిక నిపుణులే నిర్వహించే విధంగా మొట్టమొదటి కేంద్రీకృత సాంకేతిక కేంద్రాన్ని భారత్ కోకింగ్ కోల్ (బీసీసీఎల్) ప్రారంభించింది. ధన్‌బాద్‌లోని కోయ్‌లా నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ఇంతవరకు పురుషులదే పైచేయిగా ఉన్న కీలక సాంకేతిక కార్యకలాపాల నిర్వహణ బాధ్యతను మహిళలకు అప్పగించిన మార్గదర్శక నిర్ణయానికి నిదర్శనంగా నిలిచింది.

6. కోల్ ఇండియాలో, ఆ సంస్థ అనుబంధ సంస్థలలో పురుషులు, మహిళల మధ్య సమానత్వం, సంస్థాగత శ్రేష్ఠత్వాలను ప్రోత్సహించాలనే నిబద్ధతను మరింత పెంచడానికి మహిళా ఉద్యోగులను 'మైనింగ్ సర్దార్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ'ని సంపాదించుకొనేలా భూగర్భంలో విధుల్ని నిర్వహించడంలో శిక్షణ తీసుకోవాడానికి పంపిస్తున్నారు.

7. రక్షణ కార్యకలాపాలలో పాలుపంచుకొనే విధంగా కూడా మహిళలను ప్రోత్సహిస్తున్నారు. రెస్క్యూ, రికవరీ పనులలోనూ వారికి శిక్షణనిస్తున్నారు. ఇంతవరకు, వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (డబ్ల్యూసీఎల్)లో 19 మంది మహిళా ఉద్యోగులతో పాటు మహానది కోల్‌ఫీల్డ్స్ (ఎంసీఎల్)లో 9 మందికి రెస్క్యూ, రికవరీ పనులలో శిక్షణనిచ్చారు.

8. మహిళా ఉద్యోగులను కాపాడడానికి అంతర్గత ఫిర్యాదుల సంఘాలను (ఐసీసీస్) సెక్సువల్ హరాస్‌మెంట్ ఆఫ్ విమెన్ ఎట్ వర్క్‌ప్లేస్ (ప్రివెన్షన్, ప్రొహిబిషన్ అండ్ రిడ్రెసల్) యాక్టు – 2013 (పీఓఎస్‌హెచ్ యాక్టు)లో భాగంగా ఏర్పాటు చేశారు. పని చేసే చోటులో మహిళలను వేధింపులకు గురి చేయడాన్ని అడ్డుకోవడానికి, ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ సంఘాలు పనిచేస్తున్నాయి.

దీనికి అదనంగా, ఎన్ఎల్‌సీ ఇండియా (ఎన్ఎల్‌సీఐఎల్) కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాలుపంచుకొంటోంది. మహిళలను గనుల్లోనూ పని చేయడానికి నియమించింది. ఈ సంస్థలో 190 మంది గని తవ్వకం పనుల్లో చేరారు. 48 మంది అధికారి పదవుల్లో ఉన్నారు. ఈ సంస్థ తన చరిత్రలో మొట్టమొదటి సారి బొగ్గు తవ్వక కార్యకలాపాల్లో మహిళలకు స్థానం కల్పించింది. ఇది పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలను కల్పించాలన్న సంస్థ నిబద్ధతలో ఒక ముఖ్య ఘట్టానికి సూచికగా నిలిచింది. తొమ్మిది కీలక పదవుల్లో.. సర్వేయర్లు, మైనింగ్ సర్దార్లతో పాటు ఓవర్‌మెన్ వంటి ముఖ్య పదవుల్లో కూడా.. మహిళలను నియమించారు.

ఈ సమాచారాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి రాజ్యసభలో ఈ రోజు ఒక ప్రశ్నకు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

# వేములవాడ పార్వతి అమ్మవారికి అగ్గిపెట్టెలో ఇమిడే చీరను సమర్పించిన చేనేత కళాకారుడు నల్ల విజయ్



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలోని శ్రీ పార్వతి అమ్మవారి కోసం సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల విజయ్ అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు చీరను తయారు చేశారు. ఈ పట్టు చీరను మంగళవారం నాడు ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయికి అందజేశారు.

ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఇలా పార్వతి అమ్మవారికి పట్టుచీరను సమర్పిస్తుంటానని నల్ల విజయ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమౌళీశ్వర ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం



ఖమ్మం, ఆగష్టు 19: ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల కేంద్రంలోని శ్రీ బాల త్రిపుర సుందరీ సహిత చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయ పాలకవర్గం మంగళవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఆలయ ఈఓ రామకోటేశ్వరావు ఆధ్వర్యంలో చైర్మన్‌గా మగినం జయశ్రీ, సభ్యులుగా కాజా జగన్నాథ కృష్ణ, దూదిగం ఫకీరయ్య, భవనం వెంకటప్పారెడ్డి, దేవరకొండ లక్ష్మణ్‌రావు ప్రమాణం చేశారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా అర్చకులు ఎన్.గోపాలకృష్ణ శర్మ నియమితులయ్యారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, చావా రామకృష్ణ, శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకట నరసయ్య, గుడేటి బాబురావు, దేవరకొండ శ్రీను, షేక్ జానీ భాష, మొగిలి అప్పారావు, పంబి సాంబశివ రావు, బుర్ర నారాయణ, చీదెళ్ల శ్రీనివాసరావు, కొప్పు పరమేశ్వరరావు, అనుమోలు కృష్ణారావు, యరమల పూర్ణచంద్రారెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, దేవరకొండ రాజీవ్ గాంధీ, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, శీలం వెంకటరామిరెడ్డి, సూరంశెట్టి రాజేశ్, సగ్గుర్తి కిశోర్, మగినం నాగేశ్వరరావు, దేవరకొండ రవి, ఏడుకొండలు, మెట్టు కృష్ణ పాల్గొన్నారు.

# వినాయక మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : ఎస్ఐ లింగం

మెదక్, ఆగష్టు 19:వినాయక మండపం ఏర్పాటుకు ముందుగానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి పత్రం పొందాలని ఎస్ఐ లింగం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండపం ఏర్పాటుకు ఈ https://policeportal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారాఆన్‌లైన్‌లో అప్లై చేసిన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్‌కు దరఖాస్తు కాపీ ఖచ్చితంగా సమర్పించాలని వెల్లడించారు. మండపాలను రహదారులు, అంబులెన్స్ మార్గాలు, అగ్నిమాపక వాహనాల మార్గాలకు అడ్డంకులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా అమర్చాలని, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకొని ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు వాడరాదనీ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. లౌడ్‌స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, అధిక శబ్దం, డీజే మ్యూజిక్ వాడరాదని పేర్కొన్నారు. ఊరేగింపుల కోసం ముందస్తు అనుమతి తీసుకుని, పోలీసులు సూచించిన మార్గంలోనే జరపాలని, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్లను నియమించుకోవాలని తెలియజేశారు.

జాతి, మత, కుల భావోద్వేగాలను దెబ్బతీసే నినాదాలు, పాటలు, ప్రసంగాలు చేయరాదని, సఖ్యత, శాంతియుత వాతావరణంలో ఊరేగింపులు కొనసాగించాలని అన్నారు. మండప పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకొని, పండుగ అనంతరం చెత్తను సక్రమంగా తొలగించాలని సూచించారు. ప్రతీ మండపంలో పగలు, రాత్రి సమయాల్లో కనీసం ఇద్దరు వాలంటీర్లు విధులు నిర్వర్తించాలని, వారు భద్రత, ట్రాఫిక్, పరిశుభ్రత విషయాలను పర్యవేక్షించాలని చెప్పారు.

అవసరం ఉన్న మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు పని చేసేలా చూడాలని రికార్డింగ్ ఫుటేజ్‌ను భద్రపరచాలని తెలిపారు. విగ్రహ నిమజ్జనం అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే జరపాలనీ, నదులు, చెరువులు కలుషితం కాకుండా పర్యావరణ హిత చర్యలు తీసుకోవాలన్నారు. అప్లై చేసే విధానం గానీ లేదా మీ మండపం దగ్గర ఎలాంటి సందేహాలు ఉన్నా 8712657897 (నర్సాపూర్ పోలీస్ స్టేషన్ నెంబర్) కు కాల్ చేయగలరనీ, లేదా మీ గ్రామానికి చెందిన విలేజ్ పోలీస్ ఆఫీసర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవాలని పేర్కొన్నారు. 24/7 పోలీసుల సహాయం కోసం, తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఆతిజీశ్రీ 100 కి కాల్ చేయగలరని కోరారు.

# అనేక నగరాలకు చెందిన డీఆర్ఐ అధికారుల దాడి.. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ఒక ఫ్యాక్టరీ నుంచి 119.8 కిలో అల్ప్రాజోలం స్వాధీనం.. దీని విలువ రూ.23.88 కోట్లు.. 8 మంది అరెస్టు





హైదరాబాద్, ఆగష్టు 19:హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడలలోని డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు చక్కని సమన్వయంతో చేపట్టిన దాడిలో 119.4 కిలోల అల్ప్రాజోలాన్ని ఒకే చోట జప్తు చేశారు. దీని విలువ చట్టవిరుద్ధ మార్కెటులో సుమారు రూ.23.88 కోట్లు ఉంటుంది. అలాగే, అల్ప్రాజోలంగా మార్చడానికి సిద్ధం చేసిన 87.8 కిలోల పదార్థాన్ని కూడా అధికారులు జప్తు చేశారు.

అల్ప్రాజోలాన్ని అక్రమంగా తయారు చేయడంతో పాటు పంపిణీ చేయడంలో ప్రమేయం ఉన్న ఎనిమిది మందిని కూడా డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. అధికారులు ఒకే చోట పట్టుకున్న వారిలో సూత్రధారే కాక మందును అమ్మే వాళ్లు, ఆ మందును కొంటున్న వాళ్లు, మందును తయారు చేయడానికి డబ్బు సమకూరుస్తున్న వాళ్లు కూడా ఉన్నారు.

కొంత మంది ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో అల్ప్రాజోలాన్ని అక్రమంగా తయారు చేస్తున్నట్లుగా నిర్దిష్ట రహస్య సమాచారం అందడంతో, డీఆర్ఐ అధికారులు పక్కా ప్రణాళిక వేసుకొని ముందుకు కదిలారు. అల్ప్రాజోలం.. ఎన్‌డీపీఎస్ చట్టం-1985లో పేర్కొన్న ప్రకారం.. మనిషి కేంద్రీయ నాడీ మండల వ్యవస్థపై దుష్ప్రభావాన్ని చూపే ఒక పదార్థం. ఈ మత్తుమందును తయారు చేయడంతో పాటు పంపిణీ చేయడంలో కూడా ప్రమేయం ఉన్న ముఠా సభ్యులందరినీ డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు.

దీనికి అదనంగా, అల్ప్రాజోలాన్ని తయారు చేయడానికి ఉపయోగించే 3,600 లీటర్ల ద్రవపదార్థంతో పాటు చట్టవిరుద్ధంగా సేకరించిన 311.6 కిలోల ఘన రూప ముడిపదార్థాలు, సామగ్రిని (వీటిలో రెండు రియాక్టర్లు, ఒక సెంట్రిఫ్యూజ్, ఒక డ్రయ్యరు ఉన్నాయి), నేరం జరిగిందని నిరూపించే కొన్ని పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇవి దర్యాప్తును ఇక ముందూ కొనసాగించడంలో తోడ్పడతాయని భావిస్తున్నారు.

నిందితులైన మొత్తం ఎనిమిది మందినీ అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో అనేక మందికి ఇదివరకు దొంగతనంగా మత్తుమందులను, మనిషి కేంద్రీయ నాడీ మండల వ్యవస్థపై దుష్ప్రభావాన్ని కలిగించే పదార్థాలను తయారు చేయడానికి సంబంధించిన కేసులతో పాటు ఇతరత్రా నేరపరమైన కార్యకలాపాల్లోనూ (హత్య, సైబర్ నేరాలు, ఆర్థిక నేరాల వంటివి) పాత్ర ఉండటం గమనించదగ్గది.

ఈ చట్టవిరుద్ధ పనిని చేపట్టడానికి వీరు జైలులో ఉన్నప్పుడే పథకం వేసుకొని, అందుకు ఒక నెట్‌వర్కును కూడా ఏర్పాటు చేసుకున్నారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇది ఈ ముఠా వేళ్లు లోతుగా పాతుకుపోయి వ్యవస్థీకృతం అయ్యాయని చెప్పకనే చెబుతోంది. ఈ అల్ప్రాజోలాన్ని కల్లులో కలపడానికి తెలంగాణకు రవాణా చేయాలనుకున్నారు.

# శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం - రాథోడ్ రవీందర్

ఆదిలాబాద్, ఆగష్టు 19:పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని హెల్త్ ఎడ్యుకేటర్ రాథోడ్ రవీందర్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం లోకారికే గ్రామంలో ఝరి ప్రభుత్వ దవాఖాన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్త, అంగన్‌వాడీ టీచర్ ఇంటింటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తుండడంతో వీధులలో అపరిశుభ్రత లోపించి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉంటాయన్నారు.

స్థానికులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు. అపరిశుభ్రత లోపించకుండా చూడాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణతో పాటు గర్భిణులకు పలు సూచనలు చేశారు. మాతా శిశు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలని, ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో చిన్నపాటి జ్వరం వచ్చిన హాస్పిటల్‌ను ఆశ్రయించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట అంగన్‌వాడీ టీచర్ సుభద్ర ఉన్నారు.

# చిట్యాల బ్రిడ్జి నుండి చౌటుప్పల్ రోడ్డు వరకు బైపాస్ నిర్మాణం చేపట్టాలి : బండ శ్రీశైలం



నల్లగొండ ఆగష్టు 19:మునుగోడు నుండి చిట్యాలకు వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జి వద్ద నుండి మదేలయ్యా గుడి వెనుక భాగం నుండి చౌటుప్పల ప్రధాన రహదారికి బైపాస్ నిర్మాణం చేపట్టాలని సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా మునుగోడు మండల కేంద్రంలోని వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. పలు వీధుల్లో మురికి కాల్వల నిర్మాణం లేకపోవడంతో మురికి నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నట్లు చెప్పారు. రజక కాలనీలో, చండూరు రోడ్డులోని చిక్కుల నరసింహ ఇంటి నుండి లక్ష్మీదేవిగూడెం వరకు సీసీ రోడ్డుతో పాటు రోడ్డుకు ఇరువైపులా మురికి కాల్వ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

రజక కాలనీతో పాటు రెండో వార్డులో కృష్ణా జలాలు రాక తాగునీటి కోసం కాలనీ వాసులు అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. పేర్కొన్నారు. నల్లగొండ నుండి చౌటుప్పల్ కు వెళ్లే రహదారి , మునుగోడు నుండి చండూరుకు వెళ్లే నాలుగు వరుసల రహదారుల నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నట్లు దుయ్యబట్టారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కాలనీల లో వారానికోసారి దోమల మందు పిచికారి చేయాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేశ్, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, పాలకూరి రాజు, పాలకూరి సాయమ్మ, రెవెల్లి సైదులు, రెవెల్లి సత్య నారాయణ, రెవెల్లి అనిల్ పాల్గొన్నారు.

# ఒక బుక్ అడిగితే మరో బుక్ ఇచ్చాడని.. ఒకటో తరగతి విద్యార్థిని చితకబాదిన టీచర్

హైదరాబాద్, ఆగష్టు 19: ఒక బుక్ అడిగితే మరొక బుక్ ఇచ్చాడని ఓ టీచర్ ఆగ్రహానికి గురైంది. ఒకటో తరగతి విద్యార్థి అని కూడా చూడకుండా బాలుడిపై క్రూరంగా ప్రవర్తించింది. వీపుపై వాతలు వచ్చేలా కొట్టింది. హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ది మోడల్ సిటీ హైస్కూల్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ ఎర్రగడ్డలోని గౌతమపురి కాలనీలోని ది మోడల్ సిటీ హైస్కూల్‌లో మహమ్మద్ రియాజ్ ఖాన్ అనే విద్యార్థి ఒకటో తరగతి చదువుతున్నాడు. అయితే క్లాస్ చెప్పేటప్పుడు టీచర్ తబుస్సుమ్ బేగం మహమ్మద్ రియాజ్ ఖాన్‌ను బుక్ అడిగింది. కానీ అడిగిన బుక్‌కు బదులుగా రియాజ్ ఖాన్ వేరే బుక్ ఇచ్చాడు. దీంతో తబుస్సుమ్ బేగం ఆగ్రహానికి గురైంది. చిన్నారి వీపుపై వాతలు వచ్చేలా కొట్టింది.

ఇంటికి వెళ్లిన తర్వాత రియాజ్ ఖాన్ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఆగ్రహానికి గురయ్యాడు. వెంటనే బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే సదరు స్కూల్ కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్‌ది కావడంతో చర్యలు తీసుకోవడానికి పోలీసులు వెనకాడుతున్నట్లు తెలుస్తోంది.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : పెంజర్ల సైదులు




నల్గొండ, ఆగష్టు19: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటీయూ నల్లగొండ జిల్లా నాయకుడు పెంజర్ల సైదులు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఆశా వర్కర్లు కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు జూలై నెలలో పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం వైద్యాధికారి శ్వేతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, జిల్లా కమిటీ సభ్యులు చెరుకు జానకి, ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు చొగోని ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి భూపతి రేణుక, ఆశ వర్కర్లు అంతటి పద్మావతి, సంతోష, గద్దపాటి భారతి, పెంజర్ల అనిత, సాతీరు రేణుక, గాజుల శ్రీదేవి, కనకతార, పుష్పాంజలి, మంగమ్మ, బొజ్జ సైదమ్మ, సంధ్య, శోభ, నర్సమ్మ పాల్గొన్నారు.

# ప్రతి విషయాన్ని రికార్డ్సులో నమోదు చేయాలి : ఎస్పీ నర్సింహా

నల్గొండ, ఆగష్టు19: ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి విషయాన్ని రికార్డ్సులో నమోదు చేయాలని సూర్యాపేట ఎస్పీ కె.నర్సింహా పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కవాతు సిబ్బందిలో సమన్వయం పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించడంతో పాటు సిబ్బంది పనితీరు, కేసుల పురోగతి వివరాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రౌడీ షిటర్స్, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరం చేయాలన్నారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకంగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలను విస్తృతం చేయాలని, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. సామాజిక కార్యక్రమాలు, అక్రమ రవాణా, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎస్ఐ గోపికృష్ణ, డీసీఆర్‌బీ ఎస్ఐ యాకుబ్, సీసీ సందీప్. డీ.సీ.ఆర్.బీ సిబ్బంది అంజన్ రెడ్డి ఉన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి : డీఎస్పీ చంద్రబాను



ఖమ్మం, ఆగష్టు 19:వినాయక చవితి సందర్భంగా ఇల్లెందు పట్టణంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను అన్నారు. మంగళవారం ఇల్లెందు పట్టణంలో గణేష్ ఉత్సవ కమిటీ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు పెట్టేవారు పోలీస్ స్టేషన్‌లో ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు పెట్టకూడదని సూచించారు. రాత్రి వేళల్లో గుంపులుగా ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. విద్యుత్ వైర్ల కింద మండపాలు, విగ్రహాలు పెట్టకూడదన్నారు. విద్యుత్, అగ్నిమాపక శాఖల అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ హసీనా, సూర్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేసేందుకు వివిధ చర్యలు చేపడుతున్న ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 19:ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు చేపట్టింది. వాటిలో కొన్ని వివరాలు:

ఎంఎస్ఎంఈలకు సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు 1.7.2020 నుంచి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ అమల్లోకి వచ్చింది.

ప్రాధాన్య రంగ రుణం (పీఎస్ఎల్) ప్రయోజనాన్ని పొందేందుకు అనధికార సూక్ష్మ పరిశ్రమ (ఐఎంఈ)లను అధికారిక పరిధిలోకి తీసుకురావడానికి ఉద్యమ్ అసిస్ట్ ప్లాట్‌ఫామ్ (యూఏపీ)ను ప్రారంభించారు.

రిటైల్, టోకు వర్తకులను 2.7.2021 నుంచి ఎంఎస్ఎంఈల పరిధిలోకి తీసుకువచ్చారు.

ఎంఎస్ఈలకు రూ. 2 లక్షల కోట్ల అదనపు రుణాలు అందించేందుకు, ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు అవసరమైన రూ. 9,000 కోట్ల నిధులతో క్రెడిట్ గ్యారంటీ పథకాన్ని సవరించారు.

18 రకాల వ్యాపారాల్లో నిమగ్నమై ఉన్న సంప్రదాయ చేతివృత్తులు, కళాకారులకు సమగ్ర ప్రయోజనాలను అందించేందుకు 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని 17.09.2023న ప్రారంభించారు. పెద్ద యూనిట్లుగా ఎదిగేందుకు అవకాశమున్న ఎంఎస్ఎంఈల్లో రూ.50,000 కోట్లను ఈక్విటీ ఫం డింగ్ చేసేందుకు సెల్ఫ్ రిలయంట్ ఇండియా (ఎస్ఆర్ఐ) నిధిని ఏర్పాటు చేశారు.

క్రెడిట్ గ్యారంటీ పథకం కింద క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (సీజీటీఎంఎస్) ద్వారా వివిధ విభాగాల్లో 90 శాతం కవరేజీ ఉన్న ఎంఎస్ఈలకు రూ.10 కోట్ల వరకు పూచీకత్తు లేని రుణం (01.04.2025 నుంచి అమలు) అందుతోంది. ఎంఎస్ఎంఈలకు చెల్లింపుల్లో ఎదురయ్యే ఆలస్యాన్ని పరిష్కరించేందుకు, ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లతో సహా కార్పొరేట్లు, ఇతర కొనుగోలుదారుల నుంచి ఎంఎస్ఎంఈలకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో నగదు జమ చేయడానికి ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ (టీఆర్ఈడీఎస్) ప్రారంభించారు.

ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) ద్వారా తయారీ రంగంలో రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు, సేవా రంగంలో రూ. 10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచేలా పథకం పరిధిని విస్తరించారు.

దేశ వ్యాప్తంగా 01.07.2020 నుంచి 31.07.2025 వరకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్, ఉద్యమ్ అసిస్ట్ ప్లాట్‌ఫామ్ ద్వారా మొత్తం 6.63 కోట్ల ఎంఎస్ఎంఈలు నమోదు చేసుకున్నాయి.

ఈ సమాచారాన్ని రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సహాయ మంత్రి శుశ్రీ శోభా కరంద్లాజే అందించారు.

# యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న 5 లక్షలకు పైగా విద్యార్థులు

న్యూఢిల్లీ, ఆగష్టు 19:ఢిల్లీలోని పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు/కళాశాలలు, ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులకు యువ పార్లమెంట్ కార్యక్రమం ద్వారా వివిధ యువ పార్లమెంట్ పోటీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. వీటిలో ఇప్పటి వరకు 5 లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు ముఖ్యంగా మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారితో సహా విస్తృత స్థాయిలో పౌర భాగస్వామ్యాన్ని పెంచేందుకు జాతీయ యువ పార్లమెంట్ పథకం (ఎన్‌వైపీఎస్) వెబ్ పోర్టల్ రూపొందించారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు ఒక లక్ష మంది పౌరులు పాల్గొన్నారు. దేశంలోని అన్ని విద్యాసంస్థలు/బృందాలు/పౌరులు/విద్యార్థులు ఈ పోర్టల్ ద్వారా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. పోర్టల్‌లోని "ఇనిస్టిట్యూషన్ పార్టిసిపేషన్", "గ్రూప్ పార్టిసిపేషన్" ద్వారా నిర్వహించే యూత్ పార్లమెంట్ సమావేశాల్లోనూ, అలాగే "ఇండివిడ్యువల్ పార్టిసిపేషన్" ద్వారా 'భారతీయ డెమోక్రసీ ఇన్ యాక్షన్' అంశంపై నిర్వహించే క్విజ్‌లో పాల్గొనవచ్చు. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడం, క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడం, ఇతరుల ఆలోచనల పట్ల సహనాన్ని పెంపొందించడం, పార్లమెంటులో అనుసరించే పద్ధతులు, విధానాలు, ప్రభుత్వ పనితీరు, రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించడం, ప్రజాస్వామ్య విధానంలో జీవించేలా ప్రోత్సహించడమే యూత్ పార్లమెంటు కార్యక్రమం ముఖ్యలక్ష్యం.

గడచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు 600 విద్యా సంస్థలు, 35000 మంది విద్యార్థులు పోటీ ఆధారిత యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే యూత్ పార్లమెంటు కార్యక్రమ పోర్టల్ ద్వారా 1800 యూత్ పార్లమెంటు సమావేశాలు నిర్వహించారు. దీనిలో 66000 పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సమాచారాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి శ్రీ కిరణ్ రిజిజు లిఖితపూర్వక సమాధానంగా ఈ రోజు రాజ్యసభలో అందించారు.

# ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే వినియోగదారుల సంఖ్యలో అయిదు లక్షలు దాటిన ఫాస్ట్ ట్యాగ్ వార్షిక పాస్

న్యూఢిల్లీ, ఆగష్టు 19:టోల్ వసూలుకు సంబంధించి ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సమర్థవంతమైన అనుభవాన్ని అందించేందుకు ఇటీవల ప్రవేశపెట్టిన ఫాస్టాగ్ వార్షిక పాస్ వినియోగదారుల సంఖ్య ఐదు లక్షలను దాటింది. ఫాస్టాగ్ వార్షిక పాస్ సౌకర్యాన్ని 2025 ఆగస్టు 15న ప్రారంభించారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వారి నుంచి దీనికి మంచి స్పందన వచ్చింది. గత నాలుగు రోజుల్లో ఈ వార్షిక పాస్‌లు కొనుగోలు చేసిన రాష్ట్రాల్లో తమిళనాడు అన్నింటికంటే ముందుంది. తదనంతర స్థానాల్లో కర్ణాటక, హర్యానా ఉన్నాయి. టోల్ ప్లాజాలలో ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల ద్వారా గరిష్ఠ లావాదేవీలు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో జరిగాయి.

రాజ్‌మార్గ్‌యాత్ర యాప్ గూగుల్ ప్లేస్టోర్ ర్యాంకుల్లో 23వ స్థానానికి చేరుకుంది. 15 లక్షలకు పైగా డౌన్‌లోడ్‌లతో ప్రయాణ విభాగంలో రెండో స్థానంలో ఉంది. దీనికి 4.5 స్టార్ రేటింగ్‌ను ఉంది. ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే ఈ యాప్ ప్రభుత్వ యాప్‌లలో అగ్రస్థానంలో నిలవటం అనేది ఒక ముఖ్యమైన పరిణామం.

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఎలాంటి ఆటంకం లేని ఆర్థికంగా అందుబాటులో ఉండే విధంగా ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు ఫాస్టాగ్ వార్షిక పాస్ సౌకర్యాన్ని 2-25 ఆగస్టు 15న ఆవిష్కరించారు. జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలలోని దాదాపు 1150 టోల్ ప్లాజాలలో ఈ పాస్ పనిచేస్తుంది. ఒక సంవత్సరం చెల్లుబాటు అవుతుంది లేదా 200 టోల్ ప్లాజాలకు వర్తిస్తుంది. దీనికి ఒకసారి రూ. 3000ల ఫీజు చెల్లించాలి. ఇది ఫాస్టాగ్‌ను తరచుగా రీఛార్జ్ చేయాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. చెల్లుబాటులో ఉన్న ఫాస్టాగ్ ఉన్న అన్ని వాణిజ్యేతర వాహనాలకు ఈ పాస్ వర్తిస్తుంది. రాజ్‌మార్గ్‌యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ వెబ్‌సైట్ ద్వారా ఫీజు చెల్లించిన తర్వాత రెండు గంటల్లోపు ఇది యాక్టివేట్ అవుతుంది. ఇది దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ఆటంకం లేని ప్రయాణ అనుభవాన్ని వాహనదారులకు అందించనుంది.

# జీవన, వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించే తర్వాతి తరం సంస్కరణలపై ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాని

న్యూఢిల్లీ, ఆగష్టు 19:తర్వాతి తరం సంస్కరణలకు సంబంధించిన ప్రణాళికపై చర్చించడానికి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి సమావేశానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు అధ్యక్షత వహించారు. జీవన, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరిచే, సమ్మిళిత సంక్షేమాన్ని పెంపొందించే వేగవంతమైన, సమగ్రమైన సంస్కరణలను అందించడమే ఈ సమావేశ లక్ష్యం. సామాజిక మాధ్యమం "ఎక్స్"లో ప్రధానమంత్రి ఇలా పేర్కొన్నారు:"తర్వాతి తరం సంస్కరణలను సిద్ధం చేసే ప్రణాళికను చర్చించడానికి ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించారు. అన్ని రంగాల్లోనూ జీవన సౌలభ్యం, వ్యాపార సౌలభ్యాన్ని, సంక్షేమాన్ని పెంపొందించే వేగవంతమైన సంస్కరణలకు మేం కట్టుబడి ఉన్నాం."

# నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ వంటి కార్యక్రమాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ రాసిన ఒక వ్యాసాన్ని పంచుకున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 19:దేశాన్ని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మార్చడమే కాక, వికసిత్ భారత్ వైపు పయనింపజేసే కేంద్ర ప్రభుత్వ కీలక పథకాలైన నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్, మిషన్ సుదర్శన్ చక్ర, వికసిత్ భారత్ రోజ్గార్ యోజన, నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ వంటి కార్యక్రమాలను ప్రముఖంగా ప్రస్తావించే ఒక వ్యాసాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పంచుకున్నారు

ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాసిన వ్యాసంపై ప్రధాని శ్రీ మోదీ "నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్, మిషన్ సుదర్శన్ చక్ర, వికసిత్ భారత్ రోజ్గార్ యోజన, నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ వంటి ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలను కేంద్ర మంత్రి తన వ్యాసంలో ప్రస్తావించారు. ఇవి భారత్‌ను అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థగా ముందుకు తీసుకెళ్లడమే గాక, దేశాన్ని వికసిత్ భారత్ వైపు పయనింపజేసే కార్యక్రమాలు".

# జులై నెల పారితోషికాలు తక్షణమే విడుదల చేయాలి ఆశా వర్కర్ల సమస్యలపరిష్కారం కొరకు ముఖ్య మంత్రి గారితో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలి

**-ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 18000 ఫిక్స్ వేతనంతక్షణమే ప్రకటించాలి**

**-ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్**

ములుగు, ఆగష్టు 19:గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అందరికి ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం తక్షణమే 18 వేలు ఫిక్స్ వేతనం ప్రకటించి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన దగ్గర నుండి అమలు చేయాలనీ ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జులై నెల పారితోషికాలకు బడ్జెట్ లేదని ఇంత వరకు పారితోషికాలు వేయకుండా ఆశా కుటుంబాలను ఇబ్బందులు చేయడం సమంజసం కాదని ఇదేనా ప్రజా ప్రభుత్వం అని గుండెబోయిన రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాయూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాయిని గూడెం జూప్తాఇ ముందు ఆశా లతో ధర్నా చేసి మెడికల్ ఆఫీసర్ నాగ అన్వేష్ గారికి వినతిపత్రం ఇచ్చి జూప్తాఇ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈసందర్బంగా ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరైన గుండెబోయిన రవిగౌడ్ హాజరై మాట్లాడు తూ తక్షణమే ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం తక్షణమే 18 వేలు ఫిక్స్ వేతనం ప్రకటించాలని వబతి పీఫ్. సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్నా

6 నెలల జూతీఇ తక్షణమే విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వం ఇప్పటికి అయినా ఆశా ల సమస్య ల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి గారితో ఆశాల సమ్మేళనం ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఆశాల సమస్య లపైన ప్రజా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సమ్మె తప్పదని రవి గౌడ్ అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు మేడారం సమ్మక్క సారక్క స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఆశా లకు రవిగౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఇనుముల ఈశ్వరి. సారలక్ష్మి. గడ్డి స్వర్ణ. వజ్ర. కవిత. జ్యోష్నా. రమా. యాశోధ. గుండెబోయిన రమాదేవి గౌడ్. రజిత. మల్లిక రజిత. కవిత. శ్యామల. పూల. అరుణ. ధనలక్ష్మి తో పాటు 50 మంది ఆశా లు పాల్గొన్నారు

# కాల్పులు విరమించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి : ఎంవీ రమణ




హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 19 : దేశంలో 8 నెలల నుంచి మధ్యభారతంలో జరుగుతున్న మానవ హననాన్ని నిలిపివేసి వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించాలని, ఇదివరకే కాల్పుల విరమణ ప్రకటించిన మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని తెలంగాణ పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక కోకన్వీనర్ ఎంవీ రమణ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరసమాజం, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు ఉమ్మడిగా శాంతి చర్చలను కోరుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ఆలోచన చేయాలన్నారు.

పీసా చట్టం, 1/70 యాక్ట్ భారత రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూలు అమలు చేయాలన్నారు. రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ ప్రకారం ఆదివాసులు జీవించే హక్కును కాపాడాలని వివిధ హక్కుల సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాయని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విమరణ ఒప్పందం చేసుకొని శాంతి చర్చలు అమలు జరపాలని కోరారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, భరద్వాజ్, డాక్టర్ ఎం.శంకర్‌నారాయణ, లాల్‌నీల్, డాక్టర్ ఎం.వెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సన్నాసులు కాళేశ్వరంపై బురద జల్లడం సిగ్గుచేటు - కేటీఆర్

హైదరాబాద్, ఆగష్టు 19: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సీఎం రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని గుడిబండ పెద్ద వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ కొట్టుకుపోయిన ఘటనపై కేటీఆర్ స్పందించారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వడం చేతకాదు.. సుంకిశాల రిటైనింగ్ వాల్ సరిగ్గా కట్టించే తెలివిలేదు.. చివరికి ఓ చెక్ డ్యామ్‌ను కూడా నిర్మించలేని కాంగ్రెస్ సన్నాసులు కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద జల్లడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌లోని అడ్డాకుల మండలం గుడిబండ పెద్ద వాగుపై కాంగ్రెస్ కాంట్రాక్టర్ నిర్మించిన చెక్ డ్యామ్ రెండు నెలల్లోనే ఎందుకు కొట్టుకుపోయిందో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

నాసిరకం పనులు చేసి రైతుల పొలాలు, మోటర్ పైప్ లైన్లు, చివరికి ట్రాన్స్‌ఫార్మర్ కూడా కొట్టుకుపోయే దుస్థితికి కారణమైన ప్రతి ఒక్కరిపై సర్కారు చర్య తీసుకుని బాధితులను ఆదుకోవాలి. ప్రాజెక్టుల మాట దేవుడెరుగు చివరికి ఒక్క ఇటుక కూడా సరిగా పేర్చలేని ఈ దద్దమ్మ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సర్కారు ముక్కు నేలకు రాసి మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టుపై నోరు పారేసుకోమని లెంపలేసుకోవాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# పారదర్శకత, వేగవంతమైన అనుమతులకు "సింగిల్ విండో సొల్యూషన్"గా ప్రెస్ సేవా పోర్టల్: పీఆర్‌జీఐ యోగేష్ బవేజా

న్యూఢిల్లీ, ఆగష్టు 19:సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబి), హైదరాబాద్ ఆధ్వర్యంలో సీజీఓ టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్‌లో ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) శ్రీ యోగేష్ బవేజా మాట్లాడుతూ, ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు.

శ్రీమతి శృతి పాటిల్, పీఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ, తెలంగాణలో తొలి సారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించామని, ఇది ప్రచురణ కర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో, త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక




హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు.

శ్రీ అశుతోష్ మొహ్లే, డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు.

శ్రీ గౌరవ్ శర్మ, ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఐబి అధికా రులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు శ్రీమతి గాయత్రి, శ్రీ శివచరణ్ రెడ్డి, అలాగే ఐఅండ్‌పీఆర్ అధికారులు, రెండు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను తక్షణమే కేంద్రం ఇవ్వాలి

## – పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్




హైదరాబాద్, ఆగష్టు 19:తెలంగాణ కు రావాల్సిన యూరియా వాటాను తక్షణమే కేంద్రం ఇవ్వాలని పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేసారు.

మంగళవారం డిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ఎంపిలతో కలిసి ధర్నా నిర్వహిం చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మీద అక్కసు తో నే రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వట్లేదని ఆరోపించారు.

యూరియా కోసం ఇక్కడ రైతులు ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో పడుకుండుకిషన్ రెడ్డి, బండి సంజయ్ కి ఇది మంచి పద్దతి కాదుఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారుబీజేపీ,బిఆరెస్ లోపాయికార ఒప్పందం తో నే యూరియాను అడ్డుకుంటున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయాలని బీజేపీ, బిఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయిప్రజా స్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు.

# అస్సాం రాష్ట్రంలో పర్యటించే వాళ్లకు అక్కడి ప్రభుత్వం పలు ఆంక్షలు

**–రాజకీయాల అంశాలపై మాట్లాడితే అరెస్ట్ చేస్తాం**
**– సిఎం హేమంత బిశ్వశర్మ పలు కీలక వ్యాఖ్యలు**

అస్సాం ఆగష్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అస్సాం రాష్ట్రంలో పర్యటించే వాళ్లకు అక్కడి ప్రభుత్వం పలు ఆంక్షలను విధించింది. ఈ విషయంపై సిఎం హేమంత బిశ్వశర్మ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ వ్యాప్తంగా అస్సాంకి వచ్చే 'కొత్త వ్యక్తులు' రాష్ట్రాన్ని సందర్శించాలని, రాజకీయాల అంశాలపై, సున్నితమైప అంశాలను మాట్లాడితే వాళ్లను అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. కేరళ, ముంబై, ఢిల్లీ.. ఇలా ఏ ప్రాంతనానికి చెందిన వారికైన ఈ నిబంధనలు వర్తిస్తామని పేర్కొన్నారు. "రాష్ట్రంలో పర్యటించే వారిపై నిఘా ఉంటుంది. ఎన్ఆర్‌సి ఆప్‌డేషన్ సమయంలోనూ కొందరు గందరగోళం సృష్టించారు. అప్పుడు వారిపై అంతగా దృష్టి పెట్టలేదు. కానీ, ఇప్పుడు మాత్రం అలాంటి వారిపై ఓ కన్నేసి ఉంచుతాం. నిబంధనలు దాటి ప్రవర్తిస్తే.. ఎవరైనా సరే అరెస్ట్ చేసి తీరుతాం'' అని హిమంత పేర్కొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడండి : నిరంజన్ రెడ్డి

జోగులాంబ గద్వాల, ఆగష్టు 19: జోగులాంబ గద్వాల జిల్లాలోని రైతులకు ఎటువంటి యూరియా కొరత లేకుండా చూడాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కలెక్టర్ సంతోష్‌ను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మాజీ మంత్రి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. గత సంవత్సరం నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ సంవత్సరం వానాకాలం పంటకు సంబంధించి 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని అయితే రైతులు ఇప్పటివరకు 14900 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి వినియోగించుకున్నారని ఈ సందర్భంగా కలెక్టర్‌కు గుర్తు చేశారు. ఇంకా పదివేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అత్యవసరమని చెప్పారు.

జూరాల గేట్లకు సంబంధించి రోప్‌లు తెగి గేట్లకు ప్రమాదం పొంచి ఉన్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాజెక్టు పరిశీలన



చేసి ఇందుకు కావలసిన ప్రతిపాదనలు పంపాలని అధికారుల ఆదేశించారని చెప్పారు. అధికారులు వీటి మరమ్మతుల కొరకు సుమారు నాలుగు కోట్ల అవసరమవుతుందని ప్రతిపాదనలు పంపి రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు.

జూరాల ప్రాజెక్టుకు వరద వస్తున్న పూర్తి స్థాయిలో ర్యాలంపాడు సంఘాల తాటికుంట, నాగర్ దొడ్డి తదితర రిజర్వాయర్లు నింపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.

రాష్ట్రంలో అన్ని నదులు పొంగిపొర్లుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నింపాలన్న ధ్యాస లేదన్నారు. వ్యవసాయ రంగంలో దేశమంతా తెలంగాణ వైపు చూసే విధంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తే నేటి ప్రభుత్వం రైతులను బజారున పడేసిందన్నారు.

రైతులకు భరోసా కల్పించడంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

రైతులకు యూరియా కొరత లేకుండా, జూరాల గేట్లు మరమ్మత్తు తదితరులు చేపట్టాలని లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

మాజీ మంత్రి వెంట గద్వాల బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బాస హనుమంతు నాయుడు తదితరులు ఉన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

**-15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం**
**-నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019?21 నివేదికలో వెల్లడి**

న్యూ డిల్లీ ఆగస్టు 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (ఔఈఉూ-5) 2019?21 నివేదిక ప్రకారం.. 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవిధంగా 15-19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.

అనీమియా అంటే ఏంటీ..?

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు.

అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ ః12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి. ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి.సహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.అలాగే, రక్తంలో హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

# సమ్మె బాటలో.. సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు

**–కార్మికుల కూలీ పెంచాలని పనులు బంద్**
**–కూలీ పెంపుపై యాజమానుల వైఖరితో సమ్మె**
**–రెండు రోజుల్లో పరిష్కరించాలి**
**–లేనియెడల సమ్మె పోరాటాలు ఉధృతం చేస్తాం**
**–సీఐటీయు పవర్ లూం వర్కర్స్ యూనియాన్ జిల్లా అధ్యక్షుడు రమణ**

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులోని టెక్స్ టైల్ పార్కులోని కార్మికులు మంగళవారం సమ్మె బాట పట్టారు. టెక్స్ టైల్ పార్క్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు వస్త్రాలకు కూలీ పెంచాలని ఇటీవలే యాజమానులను కోరగా, యాజమానులు కూలీ పెంపుపై ఎటు తేల్చకపోవడంతో కార్మికులు సమ్మె




బాట పట్టారు.ఈ మేరకు మంగళవారం టెక్స్ టైల్ పార్క్ పవర్ లూం కార్మికుల సమావేశం యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్ ఆధ్యక్షతన జరిగింది. సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేటు వస్త్రాలకు యాజమానులు కూలీ పెంచే వరకు కార్మికులు పనుల్లోకి వెళ్లకూడదని తీర్మాణం చేశారు. అనంతరం పార్క్ లోని క్యాంటీన్ నుంచి ప్రధాన గేట్ వరకు కార్మికులు ర్యాలీగా వెళ్లి, ప్రధాన గేటు ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రభు త్వానికి, యాజమానులకు వ్యతిరేకం గా నినాదాలు చేశారు.

అనంతరం సీఐటీయు పవర్ లూం వర్కర్స్ యూనియన్ జిల్లా ఆధ్యక్షుడు కోడం రమణ మాట్లాడారు. టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు మెరుగైన ఉపాధి కోసం కూలీ పెంచాలని, ప్రభుత్వ వస్త్రాలకు రోజుకు రూ. వెయ్యి పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆర్డర్లకు కార్మికుల కష్టానికి తగిన కూలీ చెల్లించకుండా కార్మికులను నష్టం చేసేలా వ్యహరిస్తున్నారని మండిపడ్డారు. కూలీ ఒప్పందం ముగిసిన ప్రైవేటు వస్త్రానికి కూడా 10 పిక్కులకు 50 పైసలు కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై యాజమానుల సంఘానికి 5 రోజుల క్రితమే నోటిస్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఎలాంటి చర్చలు జరపకుండా కార్మికులు కూలీ పెంపు పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారన్నారు. దీంతోనే మంగళవారం నుంచి స్వచ్ఛందంగా పనులు బంద్ చేసి, సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికైనా యాజమానులు స్పందించి, కార్మికులకు కష్టానికి తగిన వేతనాలు వచ్చే విధంగా కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికా రులు కూడా స్పందించి, యాజమా నులు కూలీ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని, లేనియెడ ల సమ్మె పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సదానందం, సంపత్, శ్రీనివాస్, కిషన్, శ్రీకాంత్, ఆంజనేయులు, రామ చంద్రం, వేణు, వెంకటేశం, అంబ దాస్, రమేష్, రాజు, మహేష్, జనా ర్దన్, గంగయ్య, శ్రీనివాస్, అశోక్, రామచంద్రం, వరప్రసాద్, గణేష్, మనోహర్, రాజశేఖర్, ప్రశాంత్, రాకేష్, రాజేశ్, మోహన్, కార్మికులు ఉన్నారు.

# అదనపు కట్నం కోసం భర్త వేధింపులు.. యువతి ఆత్మహత్య..!

బెంగళూరు, ఆగష్టు 19:వరకట్న వేధింపులు తాళలేక ఓ యువతి ఆత్మహత్య కు పాల్పడింది. ఎన్నో ఆశలతో మెట్టినింట అడుగుపెట్టిన యువతి కొన్ని నెలలకే వరకట్న దాహానికి బలైంది. కన్నవారికి తీరని కడుపుకోత మిగిల్చింది. కర్ణాటక రాజధాని బెంగళూరు లో ఈ నెల 13న ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటకలోని డెంకణీకోట తాలూకా కూటురు గ్రామానికి చెందిన గోపాలప్ప కూతురు గాయత్రితో హోసూరు గోకుల్‌నగర్‌కు చెందిన మురుగేషన్ కొడుకు కదిరేషన్‌కు 11 నెలల క్రితం వివాహం జరిగింది. పెళ్లి తర్వాత కొన్ని రోజులు సరిగానే ఉన్న కదిరేషన్ కుటుంబసభ్యులు ఆ తర్వాత వారి నిజ స్వరూపం బయటపెట్టారు.

అదనపు కట్నం తీసుకురావాలని గాయత్రిని వేధించారు. ఆ వేధింపులు తాళలేక గాయత్రి పుట్టింటికి వెళ్లిపోయింది. దాంతో పెద్దల సమక్షంలో ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇకపై బాగా చూసుకుంటానని కదిరేషన్ మాయమాటలు చెప్పాడు. ఆ తర్వాత గాయత్రితో బెంగళూరులో కాపురం పెట్టాడు. కానీ వరకట్న వేధింపులు ఆపలేదు.

దాంతో ఈ నెల 13న గాయత్రి ఆత్మహత్యకు పాల్పడింది. అత్తింటి వారి వరకట్న వేధింపులే తన ఆత్మహత్యకు కారణమని సూసైడ్ నోట్ రాసింది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలావుంటే పెళ్లి సమయంలో 40 తులాల బంగారం, రూ.6 లక్షల నగదును కట్నంగా ఇచ్చామని, ఇప్పుడిలా జరిగిందని గాయత్రి తల్లిదండ్రులు బోరున విలపించారు.

# శ్రీవారి మెట్టు మార్గంలో పోలీసులు అత్యుత్సాహం

తిరుపతి, ఆగష్టు 19: తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో పోలీసులు అత్యుత్సాహం చూపించారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని ప్రార్థిస్తూ వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు కాలినడకన శ్రీవారి దర్శనానికి బయల్దేరారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అడ్డుకున్నారు.

రాష్ట్ర వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డితో పాటు మరికొందరు వైసీపీ నాయకులు పీలేరు నుంచి పాదయాత్ర చేస్తూ తిరుపతికి వచ్చారు. శ్రీవారి మెట్టు మార్గంలో కొండపైకి బయల్దేరారు. ఈ క్రమంలో చంద్రగిరి పోలీసులు వారిని అడ్డుకున్నారు. విద్యార్థులు అని కూడా చూడకుండా వారిని మెట్లపై ఈడ్చుకుంటూ కిందకు తీసుకొచ్చారు. అనంతరం చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టీటీడీ అధికారులు అనుమతి ఇస్తేనే మెట్ల మార్గంలో వంపిస్తామంటూ పోలీసులు తెలిపారు. కాగా, శ్రీవారి దర్శనానికి వెళ్తుంటే అడ్డుకోవడం దారుణమని వైసీపీ విమర్శించింది. శ్రీవారి సన్నిధిలోనూ మీ రాజకీయాలేంటి చంద్రబాబూ అని ప్రశ్నించింది.

# ఇందిరమ్మ ఇళ్ల పూర్తిలో హౌసింగ్ అధికారులు చొరవ చూపాలి : ఆర్డీఓ రమణారెడ్డి

చందంపేట, ఆగస్టు 19 : ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని దేవరకొండ ఆర్డీఓ రమ ణారెడ్డి అన్నారు. మంగళవారం చం దంపేట మండలంలోని తెల్‌దేవర్‌ప ల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇం దిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలి ంచి మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లను త్వంగా పూర్తిచేసేలా హౌసింగ్ అధి కా రులు చొరవ చూపాలన్నారు. గ్రామంలో మొత్తం 18 ఇల్లు నిర్మాణ ంలో ఉన్నాయని, త్వరగా పూర్తి చేస్తే బిల్లు లు జమ చేస్తామని వెల్లడిం చారు. ఆయన వెంట తాసీల్దార్ శ్రీధర్ బాబు, అధికారులు ఉన్నారు.

